

దివ్యాంగురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం ఇస్తున్న విప్ అయిలయ్య



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాజయ్య




జనగామ మార్కెట్ ఆవరణలో జాతీయ జెండాకు వందనం



నర్మెటలోని తహసిల్ ఆఫీస్‌లో..



జఫర్‌గఢ్‌లోని తహసిల్ ఆఫీస్‌లో



చిల్పూరులోని తహసిల్ ఆఫీస్‌లో..

## రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

జనగామ చౌరస్తా, జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విప్ బీర్ల అయిలయ్య, విశిష్ట అతిథులుగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు హాజరయ్యారు. ముందుగా తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద విప్ బీర్ల అయిలయ్య నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్‌ఫ్రా అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన వంటి కీలక అంశాలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు పెట్రోల్ బంక్‌లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం సాయం అందిస్తుందని తెలిపారు. నిరుపేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కప్ 2024లో విజేతలైన పలువురికి మెడల్స్, ప్రశంసా పత్రాలను విప్ అయిలయ్య అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.60 కోట్ల 90 లక్షల చెక్కులను స్వయం సహాయక సంఘాలకు అందజేశారు. జిల్లాకు కొత్తగా కేటాయించిన ఫైర్ ఇంజిన్‌ను స్వయంగా డ్రైవింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బనుక శివరాజ్ యాదవ్, ఆర్డీవో గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సంతోష్ బృందం ప్రదర్శన

## అబుదాబిలో సంతోష్ బృందం కళాప్రదర్శన

జనగామ, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు అబుధాబిలోని ఇండియా ఎంబసీ వేదికగా తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జనగామ పట్టణానికి చెందిన పేరుమాండ్ల (పేరిణి) సంతోష్ కుమార్ బృందం తెలంగాణ రాష్ట్ర సంప్రదాయాలను వివిధ కళారూపాలతో ప్రదర్శించారు. కాన్సులర్ (కౌన్సిలర్) ప్రేంచంద్, సెకండ్ సెక్రటరీ (పొలిటికల్) కుమారి ఆయుషి సుతారియా పాల్గొన్న సంబురాల్లో తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహకారంతో ధరావత్ రాజ్‌కుమార్ నేతృత్వంలో పేరిణీ శివ తాండవం, గుస్సాడి, పోతరాజు ఇతర సంప్రదాయ నృత్యాలు, కళారూపాలు ప్రదర్శించారు.

## నేటి నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

బచ్చన్నపేట/రఘునాథపల్లి/జఫర్‌గఢ్, జూన్ 2 : బచ్చన్నపేట మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో నేటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ ఫణికిశోర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 3న బసిరెడ్డిపల్లి, 4న బండనాగారం, సాల్వాపూర్, 5న కేశిరెడ్డిపల్లి, మన్సాన్‌పల్లి, 6న కొన్నె, 9న తమ్మడపల్లి, లింగంపల్లి, 10న పోచన్నపేట, దబ్బగుంటపల్లి, 11న చిన్నరామన్‌చర్ల, 12న నారాయణపూర్, పుల్లగూడ, 13న పడమటికేశ్వాపూర్, నాగిరెడ్డిపల్లి, 16న కట్కూర్, గంగాపూర్, 17న ఆలీంపూర్, ఇటికాలపల్లి, 18న బచ్చన్నపేట, రామచంద్రాపూర్, 19న లక్ష్మాపూర్, 20న కొడవటూరు గ్రామాల్లో నిర్వహించే సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరోవైపు రఘునాథపల్లి మండలంలో భూభారతి సదస్సుల వివరాలను తహసీల్దార్ మోహ్సిన్ వెల్లడించారు. 3న పత్తేషాపురం, కాల్వపల్లి, 4న ఇబ్రహీంపూర్, కన్నాయపల్లి, 5న నిడిగొండ, భాంజీపేట, 6న మాధారం, గబ్బెట, 9న వెల్ది, కంచనపల్లి, 10న రఘునాథపల్లి, కోడూరు, 11న మేకలగట్టు, నారాయపూర్, 12న ఖిలాషాపురం, కోమల్ల 13న అశ్వరావుపల్లి, గోవర్ధనగిరి, 16న కుర్చపల్లిలో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జఫర్‌గఢ్ మండలం తిమ్మంపేటలో సోమవారం రెవెన్యూ సదస్సు జరుగుతుందని తహసీల్దార్ శంకరయ్య తెలిపారు. ఈ నెల 5న కోనాయిచలం, అలియాబాద్‌లో, 6న ఓబులాపూర్, 9న తమ్మడపల్లి(ఐ), 10న తిమ్మాపూర్, సాగరంలో, 11న తీగారం, తిడుగు, 12న సూరారం, శాపల్లి, 13న ఉప్పుగల్లు, 16న తమ్మడపల్లి(జి), 17న రఘునాథపల్లి, ఈ నెల 18న కూనూరులో సదస్సు ఉంటుంది. రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ భూముల సమస్యలను వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★Hnk గోపాల్‌పూర్ భద్రకాళి కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఈస్ట్ ఫేసింగ్ 300 స్క్వేర్ యార్డ్స్ 30 ఫీట్ల రోడ్డు మంచి వాస్తు క్లియర్ టైటిల్ గల ప్లాటు అమ్మబడును No Brokers cont : 8790501225 and 99499 12347.

NTW-337079

CHANGE OF NAME

★I, PILLALAMARRI SHIVA (New Name), previously called PILLALAMARI SHIVARAMIAH (Old Name), and R/o H.No. 35-2-1, Gopalpur, Hanamkonda, Hanumakonda District-506015, Telangana State, India, and solemnly declare.

NTW-7714

WANTED

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.


NT-325336

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## నాయబ్ తహసీల్దార్‌గా విజయ్‌కుమార్



దేవరుప్పుల, జూన్ 2: దేవరుప్పుల నాయబ్ తహసీల్దార్‌గా బీ విజయ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ నాయబ్ తహసీల్దార్‌గా పనిచేసిన ఎల్ లచ్చూనాయక్ కలెక్టరేట్‌లోని సివిల్‌సప్లై విభాగంలో డీటీగా బదిలీ అయ్యారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్ దేవరుప్పులకు బదిలీపై వచ్చారు.

# అంబరాన్నంటిన ఆవిర్భావ సంబురం

- జిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ




స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య





పాలకుర్తి, దేవరుప్పుల మండల కేంద్రాల్లోని బీఆర్‌ఎస్ కార్యాలయాల్లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న నాయకులు

జనగామ, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, మండల కేంద్రాల్లో సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ చేసిన కృషి, అలుపెరుగని పోరాటం, అనుక్షణం మేథోమథనం ఫలితం ఇప్పుడు కళ్లముందు కనిపిస్తున్నదని రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బక్క నాగరాజు, బండ యాదగిరిరెడ్డి, గద్దల నర్సింగరావు, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మేకల కళింగరాజు, జూకంటి శ్రీశైలం, ఉడుగుల నర్సింహులు, ఉడుగుల కిష్టయ్య, పంతులు ప్రభాకర్‌రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు( శివ), డైరెక్టర్లు బన్సీనాయక్, బుట్టిరెడ్డి శ్రీలతరెడ్డి, పర్శ సిద్దేశ్, నామాల శ్రీనివాస్, సూపర్‌వైజర్ బొట్ల శ్రీనివాస్, అడ్తిదారుల సంఘం అధ్యక్షులు మాశెట్టి వెంకన్న, ప్రకాశ్‌యాదవ్, కృష్ణారెడ్డి, ఉపేందర్, భాస్కర్‌రెడ్డి, రఘు గౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి సుచరిత, వెస్ట్‌జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జూనియర్ సివిల్ జడ్జి కే సందీప, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ డీ వెంకట్రాం నర్సయ్య పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు

నమస్తే నెట్‌వర్క్ : నర్మెట మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ కే అబ్బయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేవీ రామనుజాచారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అరవింద్, ఐకేపీ కార్యాలయంలో అధ్యక్షురాలు చింతకింది మమత, బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్మెట చౌరస్తాలో మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాజు జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ గౌస్, మండల మాజీ అధ్యక్షుడు నీరేటి సుధాకర్, మాజీ సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని తహసిల్ ఆఫీస్‌లో డీటీ ఫణికిశోర్, మండల పరిషత్‌లో ఎంపీడీవో మల్లికార్జున్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై హమీద్, డాక్టర్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీలో ప్రత్యేకాధికారి రామారావునాయక్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, ఎంఈవో వెంకట్‌రెడ్డి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ భారతీదేవి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట మేనేజర్ గురుప్రీత్‌సింగ్, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ గద్దెల వద్ద ఆయా పార్టీల నేతలు నరేందర్, మహాత్మాచారీ, మహేశ్, చంద్రారెడ్డి బాలకిషన్‌గౌడ్, నూకల బాల్‌రెడ్డి, మసూద్, నరెడ్ల బాల్‌రెడ్డి, గంగం సతీష్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోహ్సిన్, ఎంపీడీవో శ్రీనివాస్, జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎస్సై నరేశ్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి ఎర్రోళ్ల కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మడ్లపల్లి సునీత-రాజు, మప్పిడి సాంబ, కొర్ర రాజేందర్, దుబ్బాక నాగేష్‌గౌడ్, ముక్క పరశురాములు పాల్గొన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, బస్వ మల్లేశ్, చింత రవి పాల్గొని అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. గొల్లపల్లి బస్టాండ్ వద్ద తెలంగాణ అమరుడు కాశోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు సోమయ్య, జోగు సోమనర్సయ్య, కారుపోతుల భిక్షపతి, గోలి ఉప్పల్‌రెడ్డి, కిష్టయ్య, కుతాటి నర్సింహులు, రత్నాకర్ రెడ్డి, సాయిలు, వంగ అర్జున్, పరశురాములు, వేంకటేశ్వర్లు, గడ్డం రాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

### శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళి

గొల్లపల్లి స్టేజీ వద్దనున్న తెలంగాణ అమరుడు కాశోజు శ్రీకాంతాచారి విగ్రహానికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు నల్ల శ్రీరాం, కాసారపు ధర్మారెడ్డి, పాండు కృష్ణ,కాడబోయిన గణేష్, ఓడపల్లి రవీందర్, పులిగిల్ల వెంకన్న, యాదయ్య పాల్గొన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీదేవి, తహసిల్ ఆఫీస్‌లో డిప్యూటీ తహసీల్దార్ రామారావు, మండల పరిషత్‌లో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యాలయంలో భాగ్యలక్ష్మి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి చిలివేరు లింగం, గ్రామ అధ్యక్షుడు అంకం రాజారాం, నాయకులు ముద్దసాని వెంకట్‌రెడ్డి, జొన్నజోని సుదర్శన్ గౌడ్, అర్జుల సంపత్ రెడ్డి, దామెర ప్రభుదాస్ పాల్గొన్నారు. జనగామలోని మండ ల పరిషత్‌లో ఎంపీడీవో ఉప్పగల్లు సంపత్ కుమార్ పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఆర్డీవో ఆఫీస్‌లో ఆర్డీవో డీఎస్ వెంకన్న, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌గౌడ్, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి జన్ను భాస్కర్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ భీంశర్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయశ్రీ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జఫర్‌గఢ్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ గట్టు శ్రీనివాస్, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ శంకరయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రామ్‌చరణ్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కర్ణాకర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాజ్‌కుమార్, పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు జాతీయ జెండాలను ఎగుర వేశారు. తమ్మడపల్లి(జీ)లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నాయకులు జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ అనిల్ బాబు, ఆర్ఐలు బాలరామ్, దేవేందర్ పాల్గొన్నారు. పాలకుర్తిలోని మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ నాగేశ్వరాచారి, డీటీ వేణుగోపాల్, ఎఫ్‌ఎస్‌సీఎస్ బ్యాంక్ కార్యాలయంలో చైర్మన్ బొబ్బల ఆశోక్ రెడ్డి, గోనె మైసిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై దూలం పవన్‌కుమార్, ఎం లింగారెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని జనగామ రోడ్డులో గాంధీ విగ్రహన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఆవిష్కరించారు. కొడకండ్లలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ చంద్రమోహన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సైతం రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్నారు. చిల్పూరులోని తహసిల్ ఆఫీస్‌లో తహసీల్దార్ సరస్వతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్, చిన్నపెండ్యాలలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో మధుసూదన్‌చారితో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్లపెల్లి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి సంపత్‌కుమార్, కాం గ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, చిల్పూరు దేవాలయ మాజీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి పాల్గొన్నారు.

## అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై పేదల నిరసన



మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న చాగల్‌వాసులు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 2 : నిరుపేదలకు కాకుండా అధికార పార్టీ కార్యకర్తలకు, అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని ఆరోపిస్తూ మండలంలోని కొత్తపల్లిలో సోమవారం పేదలు నిరసన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. చాగల్లు గ్రామంలో 45 ఇండ్లకు గాను 15కు పైగా వ్యవసాయ భూమి ఉన్న వారికి, బతుకుదెరువుకు పోయినవారికి, గతంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన వారికి ఇండ్లు కేటాయించారంటూ జాబితాతో మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వివరించారు. చాగల్లుకు చెందిన పులి మంజుల మాట్లాడుతూ తన భర్త తాటిచెట్టుపై నుంచి పడితే చేయి విరగడంతో కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపింది. మాకు ఇల్లు లేనందున మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. రోడ్డు పక్కన పండ్లు, కూరగాయలు అమ్ముకుని జీవిస్తున్న మాకు ఇల్లు లేక, అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిజమైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

## పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి : చామల

జనగామ చౌరస్తా, జూన్ 2 : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాయిరామ్ వేడుకల మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చేశారు. జనగామ నియోజకవర్గానికి సంబంధించిన 110 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎంపీ చామల అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈవో భోజన్న, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, జీసీడీవో గౌసియా తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి, జూన్ 2: మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి మాట్లాడారు. అమరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమన్నారు. పేదల కోసం ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి పాల్గొన్నారు.




విద్యార్థులను అభినందిస్తున్న కనకరాజు

## జేఈఈ ఫలితాల్లో ఏబీవీ విద్యార్థుల ప్రతిభ

జనగామ చౌరస్తా, జూన్ 2 : ఐఐటీ జేఈఈ ఫలితాల్లో జనగామ ఏబీవీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబర్చినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కే కనకరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీ దేవిక ఆల్ ఇండియా 514 ర్యాంక్, బీ సాయి ప్రణయ్ 1196 ర్యాంకు, టీ సాయి చరణ్ 3839 ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభచూపిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాలలో పుష్పగుచ్ఛాలు అందించి ప్రత్యేకంగా అభినందించారు.

## రాకేష్‌కు 162 ర్యాంకు



దేవరుప్పుల, జూన్ 2: మండలంలోని ధర్మాపురం పడమటి తండాకు చెందిన జాటోతు రాకేశ్‌నాయక్ జాతీయ స్థాయిలో ఎస్‌టీ కేటగిరీలో 162 ర్యాంకు సాధించాడు. 10 తరగతి వరకు ప్రైవేటు పాఠశాలలో చదివిన రాకేశ్ పాలిటెక్నిక్ చేస్తూ జేఈఈ పరీక్షలకు కోచింగ్‌కు పోకుండా ఇంట్లోనే చదివాడు. రాకేశ్ చదువులో రాణించడంపై స్థానికులు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి చేయూత

తరిగొప్పుల, జూన్ 2: మండలంలోని అక్కరాజుపల్లికి చెందిన మంచినీళ్ల రామచంద్ర(70) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న రెయిన్‌బో యూత్ అధ్యక్షుడు భోగం అనూప్ మృతుడి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అంకం రాజు, హరి ప్రసాద్, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.


## జోగు గోపీని పరామర్శించిన బీఆర్‌ఎస్ నాయకులు



గోపీతో మాట్లాడుతున్న సుందర్‌రామిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్

పాలకుర్తి, జూన్ 2: తెలంగాణ తల్లి విగ్రహ వివాదంలో కాంగ్రెస్ శ్రేణుల చేతిలో గాయపడిన బీఆర్‌ఎస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జోగు గోపీని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పరామర్శించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని బమ్మెరకు వెళ్లి గోపీని పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, ఆమె అత్త హనుమండ్ల ఝాన్సీరెడ్డి అధికారం ఉందని బీఆర్‌ఎస్ కార్యకర్తలు నాయకులపై దాడులు చేయించడం సరికాదన్నారు. ఝాన్సీరెడ్డి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి బీఆర్‌ఎస్ శ్రేణులపై కేసులు పెట్టించడం ఆ ప్రజాస్వామికమన్నారు. పోలీసులు కేసుల విషయంలో ఆలోచించాలని కోరారు. ఆక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. వారి వెంట బీఆర్‌ఎస్ పాలకుర్తి, దేవరుప్పుల మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, తీగల దయాకర్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, కొల్లూరు సోమయ్య, దేశగాని సతీష్, గడ్డం రాజు, అస్రఫ్ పాషా, గుండె రమేశ్, జిట్టబోయిన కొంరెల్లి, జంపాల రాజు, ఉప్పల సాయి, రాజేశ్‌నాయక్, మేడ విద్యాసాగర్ ఉన్నారు.

## అధికారులకు లంచం ఇస్తే ఇల్లు రద్దు చేస్తాం : కడియం



ఇళ్ల మంజూరు పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 2 : నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని, ఇందిరమ్మ ఇల్లుకు, బిల్లుకు అధికారులకు గాని, నాయకులకు గాని ఎవరైనా లంచం ఇస్తే వారి ఇల్లును రద్దు చేస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని శివునిపల్లిలోని సిరిపురం గార్డెన్‌లో ఆర్డీవో డీఎస్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. కడియం మాట్లా డుతూ ప్రతి నియోజక వర్గంలో 3,500 ఇండ్లు మం జూరయ్యాయని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వ ర్యంలో 75 మహిళా సం ఘాలకు 8 కోట్ల 44 లక్షల 50 వేల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, డీపీవో స్వరూపారాణి, డీఆర్డీఏ పీడీ వసంత, ఐసీడీఎస్ జిల్లా అధికారి ఫ్లోరెన్స్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో కొమురయ్య, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

## సుబేదారి పీజీ కాలేజీ నూతన ప్రిన్సిపాల్‌గా నరసింహాచారి

హనుమకొండ చౌరస్తా, జూన్ 2 : కేయూ సుబేదారి, పీజీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా కామర్స్ విభాగ ఆచార్యులు నరసింహాచారిని వీసీ ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమిస్తూ రిజిస్ట్రార్ రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. నరసింహాచారి గతంలో అడ్మిషన్ల సెల్ డైరెక్టర్‌గా, ఇంటర్నల్ క్వాలిటీ అస్యురెన్స్ సెల్ సంచాలకుడిగా, పరీక్షల విభాగ నియంత్రణాధికారిగా విధులు నిర్వర్తించారు.

**కే-హబ్ ఇన్‌చార్జి కో ఆర్డినేటగా కిరణ్‌కుమార్..**

కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల సీఎస్‌ఈ విభాగ ఒప్పంద అధ్యాపకుడు కిరణ్ కుమార్‌ను కే-హబ్ ఇన్‌చార్జి కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## అక్రమంగా జీలుగ విత్తనాలు నిల్వ

### బచ్చన్నపేటలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం సీజ్




ఆగ్రోస్ కేంద్రాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

బచ్చన్నపేట, జూన్ 2 : జీలుగ విత్తనాలు అక్రమంగా నిల్వ చేసిన మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి సీహెచ్ విద్యాకర్‌రెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వంశీకృష్ణ సీజ్ చేశారు. ఆదివారం రాత్రి తొర్రూరులో జీలుగ విత్తనాలు అమ్ముతుండగా అక్కడి పోలీసులు వారిని పట్టుకుని విచారణ జరిపారు. బచ్చన్నపేట ఆగ్రోస్ కేంద్రం యజమాని కామిడి శ్రీనివాస్‌రెడ్డి పేరు చెప్పగా వెంటనే అక్కడి నుంచి రాత్రికి రాత్రే ఇక్కడకు చేరుకుని గోదాములో 22 బస్తాలు ఆక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే అతన్ని ఆదుపులోకి తీసుకున్నారు. జీలుగ విత్తనాలు అక్రమంగా సరఫరా చేస్తున్నందున శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు కస్టడీలోకి తీసుకోవడంతో మండలంలో చర్చనీయాంశమైంది.

## నేటి నుంచి సీపీఐ జిల్లా మహాసభలు

జఫర్‌గఢ్, జూన్ 2 : ఈ నెల 3,4 తేదీల్లో నర్మెటలో సీపీఐ జిల్లా మహాసభలు జరుగుతాయని ఆ పార్టీ మండల కార్యదర్శి జువారి రమేశ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ యాకూబ్‌పాషా, మండల గట్టుమల్లు, ఎండీ జాఫర్, అన్నెపు అజయ్, బుల్లె సాయిలు, మంద బుచ్చయ్య పాల్గొన్నారు.



గడ్డం సమ్మయ్యకు జ్ఞాపిక అందిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## చిందుకళాకారుడు గడ్డం సమ్మయ్యకు సత్కారం

దేవరుప్పుల, జూన్ 2: మండలంలోని అప్పిరెడ్డిపల్లికి చెందిన చిందుయక్షగాన కళాకారుడు, పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సత్కరించారు. ఈసందర్భంగా జ్ఞాపికను అందజేశారు. సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తనను చిందు కళాకారుడిగా, కళలకు అందిస్తున్న సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించిందన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తనను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.